కూటమి పాలన మోసాల మయం

● వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్


బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న ధర్మాన కృష్ణదాస్, నాయకులు


మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: అబద్ధపు హామీలతో కూటమి నాయకులు అధికారం దక్కించుకుని, ప్రజలను మోసం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని అలుదు గ్రామంలోని వీబీఆర్ కల్యాణ మండపంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంపై శనివారం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ.. 1994 నుంచి చంద్రబాబు మోసం కొనసాగుతోందన్నారు. అప్పులు చేసి గొప్పలు చెప్పుకోవడమే మిగులుతోందని, ఇప్పటివరకూ రూ.1.72 లక్షల అప్పులు చేశారన్నారు. ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా సంక్రమంగా అమలు చేయడ లేదని మండిపడ్డారు. కూటమి పాలనంతా మోసాల మయమన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ కాలంలో ఇచ్చిన పథకాలను కొనసాగిస్తూ.. సూపర్ సిక్స్ అమలు చేస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారన్నారు. వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, రెడ్ బుక్ పాలన మాత్రం పటిష్టంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ.. కూటమి పాలనలో ఆ పార్టీ నాయకులు కంటే కొంత మంది రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది అతిగా వ్యవహరిస్తున్నారని, నిబంధనలు పాటించడం లేదన్నారు. పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను గమనిస్తున్నామని, ఇంతకు ఇంత బదులు తీర్చుకుంటామన్నారు. పార్టీని గ్రామాల్లో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి యాళ్ల శ్యామసుందరరావు, జలుమూరు మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు జి.వి.రమణి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గెల్లంకి వెంకటరావు, పోలాకి కేశవ, పార్టీ నాయకులు బొంగు కొండయ్య, నిక్కు కృష్ణారావు, పల్లి కృష్ణారావు, జాడ లక్ష్మణరావు, సాధు సుజాత, కూన అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

మోసం బాబు నైజం

● పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి


బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న రెడ్డి శాంతి, నాయకులు


సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

పాతపట్నం: ప్రజలను మోసం చేయడం సీఎం చంద్రబాబు నైజమని, ఏడాది పాలనలో ఎన్నికల హామీలను అమలు చేయలేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి విమర్శించారు. మండలంలోని కాగువాడ గ్రామంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా.. ప్రశ్నించిన వారిపై రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏడాదిగా రైతులకు అన్నదాత సుఖీభవ, వితంతు పింఛన్లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ యువత, ఆడబిడ్డ నిధి, రైతులను మోసం చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించామన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎరువుల కోసం రైతులు పడిగాపులు పడాల్సి వస్తోందన్నారు. కాగువాడ-రొమదల వంతెనను గత ప్రభుత్వంలోనే పూర్తి చేసి ప్రారంభించామన్నారు. కూటమి నాయకులు వారే కట్టినట్టుగా గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. సుపరిపాలన పేరుతో గ్రామాల్లోకి కూటమి నాయకులు వస్తే సంక్షేమ పథకాల గురించి నిలదీయాలన్నారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం, హిరమండలం, మెళియాపుట్టి మండలాల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, మీసాల వెంకట రామకృష్ణ, పొలాకి జయమునిరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు మాదవ్ పుల్లాయ్, భాస్కర్ గౌడ్, ఐటీ వింగ్ విభాగం అధ్యక్షుడు ఎనుగుతల సూర్యం, పార్టీ జిల్లా సెక్రటరీ అమర రమణ, జిల్లా కార్యదర్శి ఎ.వి.సురేష్, కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు గొకవలస రాము, నాయకులు గేదెల సూర్యం, గణపతి మధుబాబు, అమర ఉష, ఎం.సుగుణ కుమారి, మామిడి గంగాధర్, డకర చిన్నారావు, తులుగు ప్రవీణ్, పనుకు మోహన్, పడాల రంజీత్, పడ్డ నేతాజీ, బడాన వెంకటరావు, దండుగుల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమిది దగాకోరు పాలన

● ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్


మాట్లాడుతున్న చింతాడ రవికుమార్


కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

ఆమదాలవలస: మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అని, ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అమలు చేయకుండా ప్రజలందరినీ మోసం చేశారని వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. తొలిత మండల నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేవరకు వైఎస్సార్‌సీపీ పోరాటాలు చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత, మహిళలు, రైతులను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ, వితంతువులకు పింఛన్లు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ఏం చేశామని ఇంటింటికీ వెళ్తామని కూటమి నాయకులు చర్చించుకుంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ దేశంలోనే బలమైన కేడర్ ఉన్న పార్టీగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించారన్నారు.

ఆమదాలవలస నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజందరికీ వివరించాలన్నారు.

మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం..

మ్యానిఫెస్టో పేరుతో ప్రజలను సీఎం చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్‌కుమార్ అన్నారు. అన్నివర్గాలవారు కూటమి పాలనలో మోసపోయారన్నారు. ఆమదాలవలస, సరుబుజ్జిలి జెడ్పీటీసీ సభ్యులు బెండి గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి పొన్నాడ చిన్నారావు, బూర్జ మండల పార్టీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, పార్టీ నాయకులు గురుగుబల్లి శ్రీనివాసరావు, సువ్వారి నేతాజీ, మహిళా నాయకురాలు బొడ్డేపల్లి పద్మజ, మూడడ్ల రమణమూర్తి, మానుకొండ వెంకటరమణ, బొడ్డేపల్లి నాగరాజు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆకట్టుకున్న కోలాటం


గిరి ప్రదర్శనలో భాగంగా కోలాట నృత్యం

నరసన్నపేట: స్థానిక సప్తగిరి కోలాట నృత్య బృందంలోని ఏడుగురు సభ్యులు అరుణాచలంలో కోలాట ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. అరుణాచలం దేవస్థానం ఆహ్వానం మేరకు బుధవారం అరుణాచలం చేరుకున్న హారికా సునీత్, ఇతర సభ్యులు గురువారం రెండు గంటలపాటు కోలాట ప్రదర్శన చేశారు. శుక్రవారం కోలాట నృత్యం చేస్తూ గిరి ప్రదర్శన చేశామని హారికా సునీత తెలిపారు. అరుణాచలంలో ప్రదర్శన చేయడం పట్ల సభ్యులు జ్యోతి, కృష్ణవేణి, ప్రభా, ప్రసన్న, శిరీష, జయలక్ష్మి, సువర్ణ ఆనందం వ్యక్తం చేశారు.

ఎంఈఓ-2గా దాలయ్య



హిరమండలం: మండలంలో ఎంఈఓ-2గా ఎస్.దాలయ్య నియమితులయ్యారు. గత కొద్దిరోజులుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. దాలయ్యను ఎంఈఓ-2 పోస్టులో నియమిస్తూ విద్యాశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం దాలయ్య గులుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా ఉన్నారు. ఈయనకు ఎంఈఓ రాంబాబు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పాఠశాల ఆవరణలో ఎరువుల పంపిణీ


పాఠశాల ఆవరణలో ఉన్న రైతులు

జలుమూరు: జలుమూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో రైతు సేవా కేంద్రం వద్ద ఎరువుల పంపిణీతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఉపాధ్యాయులు మెండ రామారావు తెలిపారు. అసంపూర్తి నిర్మాణంలో ఉన్న అంగన్ వాడీ కేంద్రంలో వందలాది ఎరువుల బస్తాలు వేయడం వల్ల విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించలేకపోతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి ఇక్కడ తాత్కాలికంగా ఉన్న రైతు సేవా కేంద్రాన్ని వేరేచోటకు తరలించాలని కోరారు.

ప్రసవాల సంఖ్య పెరగాలి


వైద్యుడితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ అనిత

హిరమండలం: స్థానిక పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ అనిత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలన్నారు. ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లతోపాటు ఉద్యోగుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఎటువంటి ఫిర్యాదులకు తావివ్వకూడదన్నారు. సీజనల్ వ్యాధులు, జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి


హిరమండలం: ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

హిరమండలం: గ్రామ, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజారోగ్యానికి ప్రతిఒక్కరూ పెద్దపీట వేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలలో మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. హిరమండలంలో జిల్లా పంచాయతీ అధికారి భారతి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలన్నారు. పంచాయతీలో చెత్త సేకరణ, నిర్వహణ విషయంలో అధికారులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. వ్యాధుల కాలం కావడంతో జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామ పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రాలను కలెక్టర్ సన్మానించారు. డిప్యూటీ కలెక్టర్ నిశ్చల, ఎంపీడీఓ కాశీప్రసాద్, ఎంఈఓ రాంబాబు, డిప్యూటీ ఎంపీడీఓ గోవిందరావు, పంచాయతీ ఈఓ భాస్కరరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పొందూరు మండలంలో..


పొందూరు: మానవహారంగా ఏర్పడిన అధికారులు, విద్యార్థులు

పొందూరు: ప్రకృతి వైపరీత్యాలను నివారించాలంటే ప్లాస్టిక్ రహిత సమాజమే మార్గమని తహసీల్దార్ ఆర్.వెంకటేష్, ఎంపీడీఓ మన్మధరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ప్లాస్టిక్ వాడకంపై నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద మానవహారం చేపట్టారు. సర్పంచ్ ఆర్.లక్ష్మి, ఈఓపీఆర్డీ సింహాచలం, ఎంఈఓ రాజారావు, ఈఓ మోహన్‌బాబు, ఏపీఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం మండలంలో..

పాతపట్నం: ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం నుంచి ఆల్ ఆంధ్ర రోడ్డు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభినందన..


పాతపట్నం: విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, రామరాజు

పాతపట్నం: చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. నీట్, ఐఐటీలో సీట్లు సాధించిన ఏడుగురు విద్యార్థులను పాతపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో రామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. పి.రామరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్దపద్మాపురంలో..

మెళియాపుట్టి: పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన కొల్లి శ్యామసుందరరావు పదిలో 587 మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. పెద్దపద్మాపురం పాఠశాల ఆవరణలో విద్యార్థిని పాతపట్నానికి చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు శనివారం సత్కరించారు. లింగాల సంజీవరావు, మాలతి శ్రీధర్, వై.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

బూర్జ: మండలంలోని కొల్లివలస కేజీబీవీ స్కూల్‌లో ఎస్ఐ జి.వాసుదేవరావు, శక్తి టీమ్ సభ్యుడు ఏఎస్ఐ డి.రమణమూర్తి, పోలీసు సిబ్బంది జి.మోహనరావు, జె.రమేష్ శక్తి యాప్‌పై శనివారం అవగాహన కల్పించారు. శక్తి యాప్ అత్యవసర పరిస్థితిలో ఎలా వినియోగించుకోవాలి, బాధితులకు పోలీసులు ఎలా రక్షణ కల్పిస్తున్నారనే విషయాలను వివరించారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కె.గాయత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శ..


సరుబుజ్జిలి: భాస్కరరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న చింతాడ రవికుమార్, కె.వి.జి.సత్యనారాయణ, నాయకులు

సరుబుజ్జిలి: మండంలోని తురకపేట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త అరవల భాస్కరరావు తల్లి బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆ కుటుంబాన్ని పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి, పార్టీ విజయనగరం జిల్లా పరిశీలకులు కె.వి.జి.సత్యనారాయణ, జెడ్పీటీసీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సురవరపు నాగేశ్వరరావు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో బీసీ సెల్ జిల్లా కన్వీనర్ మూడడ్ల రమణ, పింఛన్ల, ఎంప్లాయీస్ విభాగం అధ్యక్షుడు సిరిపల్లి శ్రీనివాసరావు, పున్నపురెడ్డి తవిటినాయుడు, మీసాల రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

పెనుబర్తి గ్రామంలో..

పొందూరు రూరల్: మండలంలోని పెనుబర్తి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు కూన శ్రీరాములు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ శనివారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లి వెంకటసత్యనారాయణ, తమ్మినైన మురళీకృష్ణ ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి


శ్రీనివాసరావు

సరుబుజ్జిలి: వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతానికి తన వంతు కృషిచేస్తానని ఆమదాలవలస నియోజకవర్గ ఎంప్లాయిస్, పింఛన్ల విభాగం అధ్యక్షుడు సిరిపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఉద్యోగులు, పింఛన్‌దారులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ దృష్టికి తెచ్చి పరిష్కారం దిశగా పని చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఈ పదవి అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్‌కు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

సంతాపం..

సారవకోట: మండలంలోని గొర్రిబంద గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు చౌదరి వైకుంఠరావు మృతికి వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ శనివారం సంతాపం తెలియజేశారు. పాత్రికేయునిగా కొన్ని దశాబ్దాల పాటు సేవ చేశారని, అటువంటి వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం బాధకలిగించదన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

సీడ్ డ్రిల్ యంత్రాలతో సాగు మేలు

సరుబుజ్జిలి: సీడ్ డ్రిల్ యంత్రాలతో వరి సాగు చేయడం వలన అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయని ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలోని వెన్నెలవలస గ్రామంలో సీడ్ డ్రిల్ యంత్రం ద్వారా సాగుచేసిన మొక్కజొన్న, వరి పొలాలను శనివారం పరిశీలించారు. ఈ యంత్రంతో సాగు చేయడం వలన ఎకరాకు 6 వేల రూపాయల ఆదా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ అత్తులూరి లావణ్య, పాతిని శ్రీనివాసరావు, శివ్వాల కుమారి, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలను ఏర్పాటు చేయాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ముస్లింలు

ఆమదాలవలస: పట్టణంలోని ముస్లిం కాలనీలో ఉర్దూ మాధ్యమ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు టీడీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ మాలిక్ విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో 20 ముస్లిం కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యేకు శనివారం వినతిపత్రాన్ని అందించారు. చక్కెర కర్మాగారానికి సమీపంలోని ముస్లిం కాలనీలో ఉర్దూ పాఠశాల అవసరాన్ని ఎమ్మెల్యేకు వివరించారు.

● రోడ్డుపైనే మురుగు నీరు..



నరసన్నపేట మేజరు పంచాయతీ పరిధిలోని మారుతీనగర్-2లో కోర్ టెక్నాలజీ భవనం సమీపంలో గల రోడ్డుపై మురుగునీరు నిల్వ ఉంటుంది. దీంతో ఇబ్బందులు పడుతున్నామని ఆ వీధి వాసులు ఆందోళన చెందుతున్నారు. కుళాయి పైప్ విరగడంతో నీరు రోడ్డుపైకి వస్తుంది. ఇతర ఇళ్ల నుంచి వృథా నీరు వారం రోజులుగా వస్తున్నా పట్టించుకోవడం లేదని ఆ వీధి వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా పక్కాగా డ్రైనేజీ కట్టాలని కోరుతున్నారు. రోడ్డుపై నీరు నిల్వ లేకుండా చూడాలని పంచాయతీ అధికారులను కోరారు.

\- నరసన్నపేట

పలు శాఖల పనితీరుపై సభ్యుల ధ్వజం


సభ్యులతో వాగ్వాదం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

కొత్తూరు: కేజీబీవీ ఎస్ఓ, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పనితీరుపై సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీపీ సవర సావిత్రి అధ్యక్షతన, ఎంపీడీఓ నీరజ ఆధ్వర్యంలో మండల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. వసపలో ఉన్న కేజీబీవీలో మెనూ సక్రమంగా పాటించడం లేదని, బియ్యం, పప్పులతోపాటు ఇతర వస్తువులు బహిరంగ మార్కెట్‌కు ప్రత్యేకాధికారి రాధిక తరలిస్తున్నారని ఆరోపించారు. తోటి ఉపాధ్యాయులకు మర్యాద ఇవ్వడం లేదని, బాలింత ఉపాధ్యాయురాలిని బిడ్డకు పాలు పెట్టేందుకు దగ్గరలో ఉన్న ఇంటికి కూడా పింపంచడం లేదన్నారు. స్థానికంగా నివాసం ఉండకుండా శ్రీకాకుళం నుంచి రాకపోకలు చేస్తున్నారన్నారని ఎంఈఓ గోవిందరావుకు ఫిర్యాదు చేశారు. కొత్తూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మెట్టూరు బిట్-1 ఆర్ఆర్ కాలనీలో నాటు సారాను అరికట్టడం లేదని, సర్పంచ్ శంకరావు, గిరిజనులతో సారా వండిస్తున్నారని సీఐకు ఎంపీపీ సావిత్రి ఫిర్యాదు చేశారు. దీంతో సమావేశం రసాభాసగా మారింది. సీఐ హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమనిగింది. పలు గిరిజన గ్రామాలకు రేషన్ షాపులు సుమారు మూడు కిలోమీటర్లు కంటే ఎక్కువ దూరం ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారని తహసీల్దార్ బాలకృష్ణ దృష్టికి పలువురు సభ్యులు తీసుకువచ్చారు. పలు శాఖల పనితీరుపై చర్చించారు. వైస్ ఎంపీపీలు తులసీవరప్రసాద్, మెండ సునీత, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఈఓపీఆర్డీ వసంతకుమారి, జేఈఈ దర్గాప్రసాద్, ఏఈలు ప్రసాదరావు, లక్ష్మణరావు, హార్టీకల్చర్ ఆఫీసర్ మంగమ్మ, ఏపీఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులతో మమేకం


రాయల గ్రామస్తులతో మాట్లాడుతున్న మామిడి శ్రీకాంత్

కొత్తూరు: మండలంలోని రాయల, పొనుటూరు పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ తూర్పుకాపు కుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్ శనివారం పర్యటించారు. రాయల పంచాయతీ పరిధిలోని పలు గిరిజన గూడలకు చెందిన గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాలకు రోడ్లతోపాటు వ్యక్తిగత సమస్యలతో కూడిన వినతిపత్రాలను పలువురు అందజేశారు. సమస్యలను వెంటనే ఫోన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పొనుటూరులో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పార్టీ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, సొంట్యాన జనార్ధనరావు, సేపాన అశోక్, రామారావు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

ఆమదాలవలస: కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తున్న తీరుకు నిరసనగా మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా పట్టణంలోని మోనింగి వారి వీధిలో ఉన్న మస్టర్ పాయింట్ వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్-ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు తాడి సంతోష్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో సమ్మెను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ - ఎంప్లాయిస్ ఫెడరేషన్ శాఖ ప్రధాన కార్యదర్శి నీలాపు రాజేష్, నాయకులు జె.శ్రీనివాసరావు, కె.తారకేశ్వరరావు, కె.ధనలక్ష్మి, ఎస్.రమ, కె.ఈశ్వరరావు, కె.నీలమ్మ, ఎ.శ్రీనివాస్, డి.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.